# LLR- Mela Conducted at Dravidian University

తేది:13.02.2019

ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్ఆర్ మేళను బుధవారం నిర్వహించారు. వర్శిటీలోని విద్యార్థులు, సిబ్బంది సౌకర్యార్థం లెర్నింగ్ లైసెన్సులు పొందేందుకు వర్శిటీ ప్రాంగణంలోని కంప్యూటర్ సైన్స్ విభాగం నందు ఏర్పాటు చేశారు. పలమనేరు మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ శివారెడ్డి, అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ శివలింగంల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మేళలో వర్శిటీలోని 150 మందికిపైగా ఎల్ఎల్ఆర్ మంజూరు పత్రాలను అందుకున్నారు. దరఖాస్తులు చేసుకున్న వారు కంప్యూటర్ నందు అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించి అర్హతలు పొందిన వారికి ఎల్ఎల్ఆర్లను మంజూరు చేశారు. ఈసందర్భంగా వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య యెడ్ల సుధాకర్ గారు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.పెంచులయ్య గారు ఎల్ఎల్ఆర్ మేళను సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, సిబ్బందికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహననాలు నడిపే ప్రతి ఒక్కరికీ డ్రైవింగ్ లైసెన్సులు త్పకుండా వుండాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం వలన అమాయకపు ప్రజల ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పక ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. అతివేగం, సీటుబెల్టు లేని ప్రయాణం చేరాదని సూచించారు. ముఖ్యంగా యువత వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎదురుగా వచ్చే వాహనాలను సైతం గమనించి వాహనాలను నడపాలని సూచించారు. ఎల్ఎల్ఆర్లు తీసుకున్న వారు ఇన్సూరెన్సులు వున్న వాహనాలను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య జి.ఎల్.నారాయణప్ప, పిఆర్ఓ డా.యం.హరిక్రిష్ణ, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.







